# ప్రదేశ్ సిసిఏ నియమావళి -1991

# పెనాల్టీలు (దండనలు)

## ప్రభుత్వ సేవకుడు(GOVERNMENT SERVANT )అనగా (Rule 2(e) of AP CCA Rules,1991):

A Person Who is

1) Is a memberof civil Service of the State of holds a post in connection with the affairs of the state,whether Temporary or Permanent
2) Whose Services are temporarily placced at the disposal of the Govt of India, or a local or other Authority,notwishsatnding that his salary is drawn from sources other than the consolidated fund of the State.
3) Is a member of a Civil Service of, or a Civil Post under the Govevrnment of India, or the Govt of another State & whose Services are temporarily placed at the disposal of the Government.
4) Is in the service of a local or other Authority and whose Services are temporarily placed at the disposal of Government.

ప్రభుత్వ ఉద్యోగులు ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినప్పుడు,వారి మీదఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీస్ సీసీఎ నియమావళి,1991 (Andhra Pradesh Civil Services CCA Rules)మేరకు క్రమశిక్షణా చర్యలు తీసుకోబడతాయి.

అందులో భాగంగానే PENALTIES(దండనలు) విధించబడతాయి.

**క్రమశిక్షణా చర్యలలో భాగంగా**

Rule 8 కింద - సస్పెన్షన్ (SUSPENSION)

Rule 9 కింద - మైనర్ పెనాల్టీలు (MINOR PENALTIES)

- మేజర్ పెనాల్టీలు (MAJOR PENALTIES)

Rule 10 కింద- ఇతర పెనాల్టీలు (OTHER PENALTIES) విధించబడతాయి.

Rule 8 సస్పెన్షన్ (SUSPENSION =తాత్కాలిక తొలగింపు) :

## ప్రభుత్వ ఉద్యోగిని సస్పెన్షన్లో ఉంచే పరిస్థితులు.......

1.
   A. క్రమ శిక్షణా చర్యలు ఉద్దేశింపబడినప్పుడు, లేదా పెండింగులో ఉన్నప్పుడు
   B. ప్రభుత్వం యొక్క భద్రతకు ప్రతికూలమైన కార్యకలాపాలలో పాల్గొన్నప్పుడు.
   C. నేర సంబంధ అపరాధం (CRIMINAL OFFENCE) లో అతని పై విచారణ ఉన్నప్పుడు,లేదా దర్యాప్తు జరుగుచున్నప్పుడు.
2.
   A. ఏదైనా నేర సంబంధ అపరాధం పై 48 గంటలు దాటి ఖైదులో ఉన్నప్పుడు (DETAINED IN CUSTODY)
   B. నేరారోపణ పై దోషిగా (CONVICTION FOR AN OFFENCE) నిర్ణీతుడై 48 గంటలు కంటే ఎక్కువగా జైలు శిక్ష అనుభవించినప్పుడు, తక్షణమే తొలగించక పోయినా అర్హతతో కూడిన తొలగింపు (REMOVAL), అనర్హతతో కూడిన తొలగింపు (DISMISSAL) చేయకపోయినా, నిర్బంధ పదవీ విరమణ చేయించకపోయినా SUSPEND చేయబడతాడు.

ప్రభుత్వ ఉద్యోగి అరెస్టు కావడానికి & బెయిలు –పై విడుదలకు కారణమైన నేర విచారణ వ్యవహారాలు (CRIMINAL PROCEEDINGS) ముగిసిన వెంటనే (TERMINATED) సస్పెన్షన్ ఉత్తర్వు (SUSPENSION ORDER) క్రియా శూన్యమవుతుంది.

## ఒక ఉద్యోగిని సస్పెండ్ చేయుటకు గల కారణాలు :

1. సాక్ష్యాల సేకరణకు వీలుగా
2. సాక్షులు నుంచి సాక్ష్యం రాబట్టు కోవడానికి ఇతను కార్యాలయంలో ఉంటే కష్టమైనందుకు
3. సాక్ష్యాలను,రికార్డులను తారుమారు చేయకుండా ఉండుటకు
4. ఆ ఉద్యోగి కార్యాలయంలో కొనసాగితే విచారణ కష్టమైనందును
5. ప్రజాభీష్టంకు వ్యతిరేకంగా అతని కొనసాగింపు ఉన్నప్పుడు
6. కుంభకోణాలు జరిగినప్పుడు ప్రభుత్వం యొక్క స్పష్ట వైఖరిని వెల్లడి చేయడానికి సస్పెండ్  చేస్తారు.
7. ఒక ఉద్యోగి పై ఆరోపణలు చేయబడి, అవి ప్రాధమిక విచారణలో (PRELIMINARY ENQUIRY)ప్రథమ దృష్ట్యా (PRIMAFACIE) అతనికి శిక్ష ఖాయమనిపించి నప్పుడు,లేదా శాఖా పరమైన చర్యలకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నప్పుడు, ఆచర్యలు అతనిని తొలగించబడడానికి ఉద్దేశింపబడినప్పుడు DISMISSAL/REMOVAL/ COMPULSORY RETIREMENT), అతన్ని సస్పెండ్ చేయడం జరుగుతుంది.

**కొన్ని తగని పనులు/ హీన పనులు/ చిన్న నేరాలు (MISDEMEANOR)కూడా సస్పెన్షన్ కు దారి తీస్తాయి....**

1. నీతిబాహ్యత /నైతిక పతనం (MORAL TURPITUDE)కు సంబంధించిన నేరాలు లేదా ప్రవర్తన
2. అవినీతి (CORRUPTION),ధన అపహరణ (EMBEZZLEMENT),ప్రభుత్వ ధన దుర్వినియోగం (MISAPPROPRIATION OF GOVT MONEY), అక్రమ ఆస్తులు కలిగి ఉండడం, స్వంత లాభానికి అధికార దుర్వినియోగం చేయడం.

3. ప్రభుత్వానికి నష్టం కలిగించే తీవ్ర నిర్లక్ష్యం,(NEGLIGENCE)కర్తవ్య ఉపెక్షత (DERELICTION OF DUTY)
4. కర్తవ్యాన్ని వదిలి వెళ్ళడం (DESERTION OF DUTY)
5. ఉన్నతాధికారుల లిఖిత పూర్వక ఉత్తర్వులను తిరస్కరించడం లేదా ఉద్దేశ పూర్వకంగా / బుద్ధి పూర్వకంగా ఉపేక్షించడం వంటి పనులు చేసినప్పుడు సస్పెన్షన్ కు గురవుతారు.

## పెనాల్టీలు (PENALTIES =దండనలు)Rule 9 of A.P.CIvil Services CCA Rules,1991......

రెండు రకాల పెనాల్టీలు

1. MINOR PENALTIES (స్వల్ప దండనలు )
2. MAJOR PENALTIES (భారీ దండనలు)

1) **<u>MINOR PENALTIES (స్వల్ప దండనలు ):</u>**

1. CENSURE(అభిశంసన)
2. WITH HOLDING OF PROMOTION ఒక సంవత్సరం పాటు పదోన్నతిని నిలిపివేయడం.
3. నిర్లక్ష్యం  వల్ల,ఉత్తర్వుల ఉల్లంఘున వల్ల, ప్రభుత్వానికి ఏదైనా ఆర్ధిక నష్టం (PECUIARY LOSS)కలిగించి ఉంటే, జీతం నుంచి వసూలు చేయడం జరుగుతుంది.
4. సంచయన /సంచిత ప్రభావం (WITHOUT CUMULATIVE EFFECT) లేని విధంగా వార్షిక వేతనం పెంపు (ఇంక్రిమెంటు) నులుపుదల.

5. Rule 8 కింద సస్పెన్షన్ కు గురైన వ్యక్తికి సస్పెన్షన్
6. జీతం శ్రేణిలో కింద స్థాయికి తగ్గింపు
    a) ఈ తగ్గింపు మూడు సంవత్సరాలు దాటకూడదు.
    b) పించను ఆటంక పరచకూడదు.
    c) సంచయన /సంచిత ప్రభావం ఉండకూడదు.

2) **<u>MAJOR PENALTIES (భారీ దండనలు)</u>**

1. సంచయన /సంచిత ప్రభావంతో (CUMULATIVE EFFECT)కూడుకున్న ఇంక్రిమెంట్ల నిలిపివేత
2. జీతం శ్రేణిలో కింది స్థాయికి తగ్గింపు.
3. నిర్బంధ పదవీ విరమణ (COMPULSORY RETIREMENT)
4. REMOVAL (అర్హతతో కూడిన తొలగింపు)Not a Disqualification for future employment
5. DISMISSAL(అనర్హతతో కూడిన తొలగింపు) Disqualification for future employment

**Amendment (సవరణ) to Clause 10 (DISMISSAL) of Rule 9 vide G.O.Ms.No.205 GAD,dated 05.06.1998**

ఏదైనా అధికారిక పనిచేయడానికి,చేయకుండా ఉండడానికి, ఏదైనా ప్రతిఫలం (GRATIFICATION) తీసుకున్నట్లు నిరూపణ అయితే,REMOVAL లేదా DISMISSAL శిక్షగా విధిస్తారు.

## Amendment (సవరణ) to Clause 10 (DISMISSAL) of Rule 9 vide G.O.Ms.No.458GAD,dated 22.09.2009

ధన దుర్వినియోగం (MISAPPROPRIATION)లంచం తీస్కోవడం (BRIBERY) చట్ట విరుద్ధంగా రెండవ వివాహం చేస్కోవడం (BIGAMY)అవినీతికి పాల్పడడం (CORRUPTION) నైతిక దుష్ప్రవర్తన (MORAL TURPITUDE)దొంగ సంతకాలు (FORGERY) మహిళల గౌరవ భంగం (OUTRAGING THE MODESTY OF WOMEN )వంటి దుష్ప్రవర్తనాలు నిరూపనైతే DISMISSALను భారీ దండనగా (MAJOR PENALTY)గా విధిస్తారు.

**<u>Rule 10 ఇతర దండనలు (OTHER PENALTIES)</u>**

1) జరిమానా
2) 15 రోజుల పాటు సస్పెన్షన్(SUSPENSION)